వాయిదా పడిన పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 5: ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఓయూ పరిధిలో ఈనెల 2న నిర్వహించాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేసిన విషయం తెలిసిందే. తిరిగి నిర్వహించే తేదీలను నిర్ణయించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ నాలుగో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షను ఈనెల 6వ తేదీన, ఎంసీఏ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షను ఈనెల 19వ తేదీన నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష కేంద్రం, పరీక్ష సమయాల్లో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) రీవాల్యుయేషన్ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 5: ఓయూ పరిధిలోని బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే రూ.200 అపరాధ రుసుముతో కలిపి ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

బీఈడీ పరీక్ష ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 5: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

మట్టి ప్రతిమలనే పూజిద్దాం

- పీవోపీ విగ్రహాలతో పర్యావరణానికి హాని
- పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులవ్వాలి
- మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, డిప్యూటీ మేయర్



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబరు 5: పర్యావరణ పరిరక్షణకు ప్రాముఖ్యతను కల్పించాల్సి ఉందని, ప్రకృతిని పరిరక్షిస్తేనే మానవాళి మనుగడ సాధ్యమని గుర్తించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో చేపట్టిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన గురువారం సీతాఫల్‌మండి లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మట్టి వినాయకులను బల్దియా అధికార యంత్రాంగం తయారు చేయించి ఉచితంగా అందించడం ఆనందకరమని పేర్కొన్నారు. కార్పొరేటర్ హేమ, అధికారులు, బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్‌గౌడ్, సమన్వయకర్త రాజాసుందర్, పాల్గొన్నారు.

సీడ్ గణేశ్ ఆవిష్కరణ..

అడ్డగుట్ట: డబుల్ హార్స్ మినపగుండ్లు సంస్థ ఆధ్వర్యంలో తయారు చేసిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ప్రారంభించారు. సంస్థ తెలంగాణ రాష్ట్ర సేల్స్ మేనేజర్ గుండవేణి ప్రవీణ్‌గౌడ్, సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేశ్‌గౌడ్ (పెద్దన్న), సుందర్, బాలాజీ, బాలస్వామి, జైశ్వంత్‌గౌడ్ పాల్గొన్నారు. అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీనివాస్ కార్యాలయం వద్ద ఆమె ప్రజలకు మట్టి గణేశులను పంపిణీ చేశారు.

డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో..

ఉస్మానియా యూనివర్సిటీ: మట్టి విగ్రహాలనే పూజించాలని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి, బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ సూచించారు. తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని చెప్పారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో, బౌద్ధనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో వేర్వేరుగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుభాష్, ఇతర అధికారులు, బౌద్ధనగర్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, ఏఎంసీ ఒమర్ పాల్గొన్నారు.

సోమసుందరం వీధిలో..

బేగంపేట్: రాంగోపాల్‌పేట్‌లోని సోమసుందరం వీధిలో 500 మట్టి గణపతి ప్రతిమలను మహంకాళి ఏసీపీ సర్ధార్‌సింగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మక్తాల ఫౌండేషన్ జలంధర్ గౌడ్ కార్యక్రమాన్ని 15 ఏండ్లుగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా జలంధర్‌గౌడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో మహంకాళి, మార్కెట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్లు పరశురాం, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాంగోపాల్‌పేట్‌లోని మహంకాళి ఆలయం వద్ద జీహెచ్ఎంసీ అందించిన మట్టి గణపతి విగ్రహాలను కార్పొరేటర్ చీర సుచిత్ర పంపిణీ చేశారు. కార్యక్రమంలో బేగంపేట్ సర్కిల్ డీఈ ధర్మరెడ్డి పాల్గొన్నారు.

సనత్‌నగర్‌లో..

అమీర్‌పేట్: బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ అధ్యక్షుడు వెల్లాల రామ్మోహన్ ఆధ్వర్యంలో సనత్‌నగర్ ఎస్ఆర్టీ క్వార్టర్లలోని మీసేవ సమీపంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేశారు. 300లకు పైగా మట్టి వినాయక ప్రతిమలను ఈ శిబిరం ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘాల ప్రతినిధులతో పాటు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీడ్ గణేశ్ పర్యావరణ ప్రతిమలు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి

సోమసుందరం వీధిలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మహంకాళి ఏసీపీ సర్ధార్‌సింగ్

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

మహంకాళి ఆలయం వద్ద కార్పొరేటర్ చీర సుచిత్ర..

చాచానెహ్రూనగర్‌లో కార్పొరేటర్ హేమలత, డీఈ ధర్మారెడ్డి..

సనత్‌నగర్ ఎస్ఆర్టీ సముదాయంలో..

గణేశ్ ఉత్సవాలకు ఆహ్వానం

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌ను కలిసి ఆహ్వానం పలుకుతున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులు

బేగంపేట్, సెప్టెంబర్ 5: ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు హాజరుకావాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. గురువారం ఆయనను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి శాలువా కప్పి ఉత్సవాలను ఆహ్వానం పలికారు. బాక్సర్ అశోక్, రాంరెడ్డి, మహేందర్‌బాబు, చందు తదితరులు ఉన్నారు.

పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం



పదవీ విరమణ చేసిన జీహెచ్ఎంసీ ఉద్యోగిని సన్మానిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 5: ఇటీవల పదవీ విరమణ చేసిన జీహెచ్ఎంసీ ఉద్యోగి తిరుమల్‌కుమార్‌ను బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ ఘనంగా సన్మానించారు. గురువారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం తిరుమల్ జీవితం ప్రశాంతంగా సాగాలని కాంక్షించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఎంసీ ఒమర్, జవాన్ రాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పిల్లలకు పోషకాహారాన్ని అందించాలి

పోషకాహారంపై తల్లులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి కాసర్ల వీరు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 4: పిల్లలకు పోషకాహారాన్ని అందించడం ద్వారానే అనారోగ్య సమస్యలు ధరిచేరవని అడ్డగుట్ట ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కాసర్ల వీరు అన్నారు. గురువారం అడ్డగుట్ట సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార లోపంతో బాధపడుతున్న 6 నెలల నుంచి ఐదేండ్ల చిన్నారులకు అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరు మాట్లాడుతూ తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను నిలోఫర్‌కు చికిత్స నిమిత్తం రిఫర్ చేసినట్టు ఆయన తెలిపారు. పిల్లలకు సరైన పోషకాహారాన్ని అందించే పూర్తి బాధ్యత తల్లులదేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై సమీక్ష

సికింద్రాబాద్, సెప్టెంబర్ 5: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ సూచించారు. గురువారం సీతాఫల్‌మండి కుట్టి వెల్లొడి ఆసుపత్రిలో కార్పొరేటర్ సీజనల్ వ్యాధులపై డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దోమలు విజృంభించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సక్కుబాయి, మల్లేశ్ పాల్గొన్నారు.

మానవతామూర్తి మదర్

రెజిమెంటల్‌బజార్‌లో మదర్ థెరిస్సా విగ్రహానికి నివాలర్పించిన కాంగ్రెస్ గ్రేటర్ వైస్ ప్రెసిడెంట్ నందికంటి రవి, నాయకులు

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 5: మోండా డివిజన్ రెజిమెంటల్‌బజార్‌లో మదర్ థెరిస్సా వర్ధంతి గురువారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ నందికంటి రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై పూలమాల వేసి కొవ్వత్తులతో నివాలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, భాషా, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రజానికానికి ఉచితంగా సేవలంచిన మానవతామూర్తి మదర్ థెరిస్సా అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సి.బద్రినాథ్‌యాదవ్, కె.శ్రీనివాస్, నాగేశ్‌యాదవ్, బి.బాబురావు, కె.రాజు, సోమేశ్, విజయ్, శ్రీనాథ్, రామ్మోహన్, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 5: కొల్లూరు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో ఫేక్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి సూచించారు. కొందరు మోసగాళ్లు డబుల్ బెడ్‌రూం పేరిట ఫోన్లు చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని తనకు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజలు, లబ్ధిదారులు దీనికి బాధితులుగా మారొద్దని అన్నారు. అనుమానాస్పద సమాచారాన్ని ఎవరూ నమ్మకూడదన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించిన సమాచారాన్ని అధికారిక వేదికల ద్వారా మాత్రమే తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎవరిపైనైనా అనుమానం తలెత్తితే తక్షణమే పోలీసులు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణ

తిరుమలగిరి టీచర్స్‌కాలనీలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్, కాలనీవాసులు

ఓయూలో అధ్యాపకులను సన్మానించిన పరిశోధక విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 5: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఓయూ మేనేజ్‌మెంట్ విభాగంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థులు అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో గురువులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా, జీవితంలో అత్యున్నత స్థాయికి చేరేలా తీర్చిదిద్దే ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందని చెప్పారు. ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ శ్రీరాములు, హెడ్ ప్రొఫెసర్ వై.జహంగీర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ స్మిత సంబ్రాని, ప్రొఫెసర్లు వెంకటయ్య, సుధ, విద్యాసాగర్‌రావు, సమున్నత తదితరులు పాల్గొన్నారు.

దూద్‌బావి ప్రభుత్వ పాఠశాలలో..

అడ్డగుట్ట: చిలకలగూడ దూద్‌బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలు బోధించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యయులను విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కారించారు.

తిరుమలగిరిలో..

బొల్లారం: ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని ఎమ్మెల్యే శ్రీగణేశ్ కొనియాడారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి టీచర్స్‌కాలనీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ ఆవరణలో ఉన్న రాధాకృష్ణన్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీగణేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చిన్నారుల జీవితాల్లో తల్లితండ్రుల తర్వాత ప్రధాన భూమిక పోషించేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు భిక్షపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సబిత, మంజు, భార్గవి, మోహన్‌రెడ్డి, రామ్‌రెడ్డి, సరిత పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మారేడ్‌పల్లి: రెజిమెంటల్‌బజార్‌లోని నంబర్-1 ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రామ్మోహన్, ఉపాధ్యాయులను కాంగ్రెస్ నాయకులు నందికంటి రవి, సి.బద్రినాథ్‌యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల ఉన్నతికి గురువే మార్గదర్శి అని, విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పలువురు అన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.శ్రీనివాస్, నాగేశ్‌యాదవ్, బి.బాబురావు, కె.రాజు, విజయ్, శ్రీనాథ్, రామ్మోహన్, అనిల్‌యాదవ్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్ ఐదో వార్డు కాకాగూడలోని ప్రభుత్వ పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హెచ్ఎం సువర్ణ, ఉపాధ్యాయులు అనిత, భ్రమరాంబను శాలువాతో సన్మానించారు.

కాకాగూడ ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి చిత్రపటానికి నివాలర్పిస్తున్న బీఆర్ఎస్ నేత రావుల సతీశ్, టీచర్లు

దూద్‌బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవంలో విద్యార్థులు, గురువులు

గన్‌బజార్ పాఠశాలలో టీఎన్ శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, గణేశ్‌కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది

సీపీఆర్‌తో వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసు సిబ్బంది

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 5: ఇంట్లో ఉరి వేసుకొని ఆపస్మారక స్థితిలోకి లోకి వెళ్లిన ఓ వ్యక్తికి గోపాలపురం పోలీసు సిబ్బంది సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజార్‌లో నివాసం ఉండే వినోద్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కూత వేటు దూరంలో ఉన్న గోపాలపురం పోలీసు సిబ్బంది వెంటనే వినోద్ నివాసానికి చేరుకొన్నారు. డోర్‌ను పగలగొట్టి ఊరి వేసుకొని తాడుకు వెలాడుతున్న వినోద్‌ను కిందకు దింపారు. అప్పటికే వినోద్ అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో పాటు కొన ఊపిరితో ఉండడంతో వెంటనే పెట్రోకార్ సిబ్బంది శ్రీనివాస్, మల్లేశ్‌యాదవ్ అతనికి సీపీఆర్ చేసి సృహలోకి తీసుకొని వచ్చారు. వెంటనే 108కు సమాచారం అందించడంతో అంబులెన్స్ సిబ్బంది వచ్చి ప్రాథమిక చికిత్స చేస్తూ ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నం చేశారు. అనంతరం అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతానికి వెంటిలేషన్ పై చికిత్స పొందుతున్నాడు. సీపీఆర్‌తో పాటు ప్రాణాలు కాపాడేందుకు కృషి చేసిన పెట్రోకాల్ సిబ్బంది శ్రీనివాస్, మల్లేశ్‌యాదవ్‌ను స్థానికులు, పోలీసులు అధికారులు అభినందించారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **Nenavath L.Gopi** is the owner of Portion of H.No.7-1-632/55, Land admeasuring 82 Sq.Yds., in survey no. 58,59,60 of Yousufguda Village Situated at Bapu Nagar, S.R.Nagar, Hyderabad who acquired the same vide Registered Partition deed No.6211/2016 dated 30-11-2016. Whoever has got any claims or rights over the above mentioned property Please contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.